మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## ఇందిరమ్మ రాజ్యాంలోనే గ్రామ స్వరాజ్యం..

**రామన్నపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం, రామన్నపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి గ్రామస్థాయిలోనే బీజం పడాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన యువతకు త్వరలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యశోద, పిఆర్ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై. అచ్చన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నాయకులు శ్రీశైలం యాదవ్, రఘుపతిరెడ్డి, యాదన్న యాదవ్, గోపాల్, కృష్ణయ్య, అంజి, చంద్రయ్య పాల్గొన్నారు.

## అలంపూర్‌లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలి..

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన అలంపూర్ ఎమ్మెల్యే**



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం అల్లంపూర్ చౌరస్తాలో ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేయాలని అలాగే ఆర్టీసీ బస్సులకు డీజిల్ బంకు ఏర్పాటు చేయాలని అలాగే ఆర్టీసీ బస్సులకు డీజిల్ బంకు ఏర్పాటు చేయాలని శనివారం హైదరాబాదులో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్‌ను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు కలిసి వినతిపత్రం ఇచ్చారు. అంతేకాక నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బస్సులను నడిపే విధంగా చూడాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి, పుల్లూరు రఘురెడ్డి, తదితరులు ఉన్నారు.

## బస్తీ దవాఖానాలో ఫర్నిచర్ ధ్వంసం..



ఆత్మకూరులోని బస్తీ ధవాఖానలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన దృశ్యం

**ఆత్మకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం ప్రాంగణంలో గల బస్తీ దవఖానాలో శుక్రవారం అర్ధరాత్రి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. గత రెండు సంవత్సరాలుగా బస్తీ దవాఖానాల ద్వారా ఆయా కాలనీలకు చెందిన ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న తరుణంలో గత నెల రోజులుగా ఇలాంటి సేవలు అందించకుండా నిలిచిపోవడంతో బస్తీ తాళం వేశారు. ప్రతినిత్యం జాతర మైదాన ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్న తాళం పగలగొట్టి లోపల ఉన్న ఫర్నిచర్ ను దోసలు చేశారు. ఇదే జాతర మైదానం ప్రాంగణంలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత వారం దొంగలు చొరబడి విలువైన వస్తు సామాగ్రిని ఎత్తుకెళ్లిన విషయం పాఠకులకు విధితమే అయినప్పటికి బస్తీ దావాఖానాలో ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం పట్ల స్థానిక ప్రజలు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం రాత్రింబవళ్ళు పోలీసు పహారా కొనసాగుతున్నప్పటికి విధ్వంసాలను అరికట్ట లేకపోవడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఎమైనప్పటికి గత 15 రోజుల్లో గానే మైదానం ప్రాంగణంలో విలువైన వస్తువులను ఎత్తుకు వెళ్ళడమే కాకుండా బస్తీ దవాఖానాలో సైతం ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం పట్ల ఆత్మకూరు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను గుర్తించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గోల్.. మాల్..



- అద్దె వసూళ్లలో బిల్ కలెక్టర్ల నిర్లక్ష్యం
- లబ్ధిదారులకు కాకుండా బినామీలతో షాపుల నిర్వహణ
- లింగిరెడ్డి కుంట కాంప్లెక్స్‌లో కమర్షియల్ దందాలు
- మున్సిపాలిటీ అధికారులకు, పాలకులకు పట్టని సమస్య...!!
- అన్నీ తెలిసి కూడా నోరు మెదపని పాలకవర్గ సభ్యులు...!!
- ప్రవేటు బిల్డింగ్‌లను ప్రభుత్వ లీజుకు తీసుకుంటే లక్షల్లో కిరాయిల
- వార్త నిఘా నీడలో ప్రత్యేక కథనం..



లింగారెడ్డి కుంట షాపింగ్ కాంప్లెక్స్ మాల్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు,సూ ్కళ్లకు, కాలేజీలకు మాత్రం ప్రభుత్వ స్థలాలు దొరకక ప్రైవేటుకు సంబంధించిన బిల్డింగ్‌లను అద్దెకు తీసుకొని లక్షల్లో అద్దెలు చెల్లిస్తారు. అదె ప్రభుత్వానికి సంబంధించిన కాంప్లెక్స్ లో మాత్రం నామ మాత్రపు అద్దెలతో సరిపెడుతుంటారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో 2004లో ఉన్న పాలకవర్గం సభ్యులు మున్సిపా లిటీ లింగిరెడ్డికుంట కాంప్లెక్స్ నిర్మాణం చేసింది. అప్పుడు ఆ కాంప్లెక్స్ నిర్మాణంలో సామాజిక వర్గాలకు షాపులను కేటాయించారు. 2004 సంవత్సరంలో షాపుల కిరాయిలు అప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం వసూలు చేశారు. అయితే రోజు రోజు పట్టణ విస్తరణ పెరగడంతో షాపింగ్ కాంప్లెక్స్‌లో వినియోగ ఉత్పత్తి మరింత పెరిగింది. మున్సిపాలి టీ కౌన్సిల్ తీర్మానంతో మూడు సంవత్సరాలకు ఒకసారి కాంప్లెక్స్ షాప్‌ల కిరాయిలను పెంచుతూ వచ్చింది. గత కొన్నియేండ్లుగా షాపులు కేటాయించిన వారు కాకుండా మధ్యవర్తులతో షాపుల నిర్వహణ చేస్తుండడం గమనార్హం. అన్ని తెలిసినా మున్సిపల్ పాలకవర్గానికి, మున్సిపల్ అధికారులకు పట్టనీ సమస్యగా లింగిరెడ్డి కుంట కాంప్లెక్స్‌లో గోల్‌మాల్ జరుగుతున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నేళ్లుగా కొందరు షాపుల యజమానులు మున్సిపాలిటీకి చెల్లించే కిరాయిల విషయంలో కిరాయి చెల్లించకుండా వెనుకంజ వేస్తూ కోర్టును కూడా ఆశ్రయించిన పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలో లింగిరెడ్డి కుంట కాంప్లెక్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 17షాపులు, ఫస్ట్ ఫ్లోర్లో 17షాపులు,సెకండ్ ఫ్లోర్లో నాలుగు పెద్ద హాల్స్‌గా నిర్మించి కేటాయించారు. అయితే పాలకవర్గ సభ్యులు,మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్ని అవంతరాలు ఎదురయ్యాయి. షాపుల అద్దె చెల్లించే విషయంలో తారాస్థాయిలో అధికారులకు, లబ్ధిదారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని చివరకు కోర్టును ఆశ్రయించి 9షాపులకు అద్దె చెల్లించకపోవడం మరో కారణం అని చెప్పాలి. పాలకవర్గానికి, మున్సిపల్ అధికారులకు ఆదాయం సమాకూర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. ఈ విషయంపై రెవెన్యూ అధికారి కార్యాలయంలో లేకపోగా సదురు బిల్ కలెక్టర్‌ను లింగిరెడ్డి కుంటకు సంబంధించిన వివరాలు అడిగితే బిల్ కలెక్టర్ దాటవేసి ధోరణి అవలంబించిన తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బిల్ కలెక్టర్ చేతివాటం ప్రదర్శించడంలో వెనకాడలేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి, మున్సిపల్ చైర్మన్ ప్రత్యేకంగా సమీక్షించి నిజమైన లబ్ధిదారులను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**గతంలోనూ దుమారం...**

లింగిరెడ్డి కుంటలో నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ వ్యవహారం గతంలో పెద్ద దుమారమే చెలరేగింది. అప్పట్లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దె వసూళ్లలో బిల్ కలెక్టర్ విపరీత అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆనాటి మున్సిపల్ వైస్ చైర్మన్ సమావేశంలో రభస చేశారు. అంతేకాకుండా కొందరు బిల్ కలెక్టర్లు దొంగచాటుగా బిల్ బుక్‌లను అక్రమంగా తయారు చేసుకొని వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటీ ఆదాయం సమకూర్చే ఈ లింగిరెడ్డి కుంట విషయంలో పాలకవర్గ సభ్యులు అధికారులు రెవెన్యూ విభాగ అధికారులు ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలియాల్సి ఉన్నది.

### అద్దె బకాయి వసూళ్లపై కఠినంగా వ్యవహరిస్తాం....!!



**లింగిరెడ్డి కుంట కాంప్లెక్స్ షాపుల్లో అద్దె మొండి బకాయి వసూళ్లపై మున్సిపల్ రెవెన్యూ అధికారు లతో సమీక్షించి లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తాం. బిల్ కలెక్టర్లు అద్దె వసూళ్లో అవతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీకి రావలసిన ఆదాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.**

*ఎం పూర్ణచందర్, మున్సిపల్ కమిషనర్, వనపర్తి*

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు..

**- యువత సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి**

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, యువత తలుచుకుంటే సాధించలేనిదేమి లేదని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్‌లో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జానపద కళాకారులు రాములు, కళాకారిణి పద్మలయలను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని, దానిని బయటకు తీయడానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడుతాయన్నారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా క్రీడలు, సంస్కృతి కళల్లో నైపుణ్యం -మిగతా4లో..

## కాంగ్రెస్‌తోనే రైతులకు శ్రేయస్సు..

**ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ పక్కా: మంత్రి జూపల్లి**



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**పాన్‌గల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతుకు లబ్ధి చేకూరుతుందని, రైతులందరికి శ్రేయాస్కారంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్ర సంఘంలో నిర్వహించిన మహాజన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేయడంతో నేడు 5000 కోట్లు వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన ఘనత వవారిదేనన్నారు. రైతులు రెండు లక్షల రుణమాఫీ పై అపోహ వద్దన్నారు. 31 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇప్పటికే 18 వేల కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మిగితా 13 వేల కోట్లను త్వరలోనే రైతులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకే ప్రతినెల 5వేల కోట్లు వడ్డీ తమతో చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రభుత్వం ఇచ్చన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నామని మిగతా వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో తోలి సారి కొల్లాపూర్ నియోజకవర్గానికి ఉమ్మడి డిసిసి అధ్యక్ష పదవి రావడం సంతోషకరమన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సందర్శించి విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో డిజిటల్ క్లాసుల నిర్వహణకు తన నిధుల నుంచి 60 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇలాంటి దురాలవాట్లకు బానిసలె కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు ఇబ్బందినీ మంత్రి దృష్టికి తెగా వెంటనే స్పందించిన ఆయన టాయలెట్లో మంజూరు కోసం డిఆర్‌డిఓ తో మాట్లాడి పాన్‌గల్ మండల నాయకులు రాము యాదవ్ కు నిర్మల పనులు వెంటనే చెపట్టాల్సిందిగా సూచించారు.

**రైతుల సంక్షేమమే లక్ష్యం..**

**డిసిసిబి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణువర్ధన్ రెడ్డి**

రైతుల సవక్షేమం కోసమే సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించడం మహాజన సభను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారానే సొసైటీలు అభివృద్ధి చెందాయన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో విండో వైస్ చైర్మన్ బాలయ్య డైరెక్టర్లు డీఈఓ గోవిందరాజులు,జిహెచ్ఎంలు నరేందర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం

**ప్రైమరీ పాఠశాల, రామన్నపల్లి గ్రామం**

**భవిష్యత్తు బాగుండాలంటే బాగా చదువుకోవాలి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** భవిష్యత్తు బాగుపడాలంటే బాగా చదువుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.రామన్నపల్లి గ్రామంలో రూ.41.05 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. పాఠశాల నిర్వహణ విషయంలో పార్టీలకు, రాజకీయా లకు ముడిపెట్టడం సరికాదని, గ్రామ ప్రజలంతా పాఠశాల అభివృ ద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకే మంచి విద్య అందుతుంది అనే అపోహలు మన సులో నుంచి తొలగించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థు లకు సైతం నాణ్యమైన విద్యనందిస్తున్నామని కొత్తగా ఉపాధ్యాయుల నియామకం ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్‌తో పాటు మంచి పౌష్టికాహారం (మధ్యాహ్న భోజనం) అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రూ. 500లకే సిలిండర్ అందిం చే అభయహస్తం పత్రాలను లబ్దిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, ఎంఈఓ గోపాల్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేష్, పిఆర్ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గోవింద మ్మ, మార్కెట్ కమిటి డైరెక్టర్ అచ్చన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రయ్య, డిసిసి ప్రధాన -మిగతా4లో..

## ఇక మండలాల్లోనే ప్రజావాణి

- సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం
- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు చర్యలు
- ప్రయాణ ఖర్చులు, తగ్గి సమయం ఆదా అవుతుంది
- కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారులకు వ్యయ, ప్రయాసాలను తగ్గించి వారు ఉన్నచోటనే వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మండలాలు జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం, ఫిర్యాదుదారులు ప్రయాణ ఖర్చులు పెట్టుకొని జిల్లా కేంద్రానికి రావడం ఫిర్యాదు దారులకు ఇబ్బందికరమని భావించి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి సోమవారం సంబంధిత మండలాలలో తహసిల్దార్, ఎంపిడిఓల పర్యవేక్షణలో ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎంపిడిఓ కార్యాలయంలో ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ఉంటుందని, అయితే ఎంపిడిఓ కార్యాలయాలు లేని కౌకుంట్ల, మహ్మదాబాద్, మూసాపేట మండలాలలో మాత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఉంటుందని, రాజాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆయా మండలాలలో ప్రజలకు విస్తృతంగా తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని ఆమె మండల అధికారులను ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఎంపిఓలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఎంపిఓలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు, సిడిపిఓలు, ఏపీఎంలు, ఏపిఓలు, సర్వేయర్లు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, మిషన్ భగీరథ, ఎలక్ట్రిసిటి తదితర శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు, ఫారెస్టు బీట్ అధికారులు, ఉద్యాన, ఇతర అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పాటు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికక్కడే సమస్యను పరిష్కరించాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని, అలాగే ఫిర్యాదుపై తీసుకున్న చర్యను ఫిర్యాదు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహించే చోట ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించేందుకు ఫిర్యాదును రాసిచ్చే ఏర్పాటు సైతం చేయాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఆ విషయాన్ని సైతం ఫిర్యాదుదారుకు తెలియజేయాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే అలాంటి ఫిర్యాదుదారులు 15 రోజుల తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాలని ఆమె సూచించారు. ప్రతి ఫిర్యాదు దారుకు ఫిర్యాదు స్వీకరించినప్పుడు రసీదు ఇవ్వాలని, లేదా ఆన్‌లైన్ ఐడి నంబర్‌ను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని, ప్రజావాణి ఫిర్యాదులపై వారి చివర్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి గ్రామాలలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఒకవేళ ఎవరైనా ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## లోక్ అదాలత్ సభ్యులుగా ఇరువురి ఎంపిక


ఎంపికైన అశోక్ రావు ,విజయభాస్కర్ రెడ్డి

**ఆత్మకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**ఆత్మకూర్ మున్సిపల్ మీ స్టేట్ కోర్టు పరిధిలో నిర్వహిస్తున్న మెగాలో కాదా సభ్యులుగా ఆత్మకూరుకు చెందిన ప్రముఖ న్యాయవాదులు దివాన్షీ అశోక్ కుమార్, ఎనుముల విజయభాస్కర్ రెడ్డిలను ఎంపిక చేసిన ట్లుగా శనివారం రోజు ఆత్మకూరులో విలేకరులకు తెలిపారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మున్సిఫ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లోకదాల సభ్యులుగా పేర్లు సూచించడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శనివారం రోజు లోకదాల సభ్యులుగా నియామకం కావడం జరిగిఇందని వారు తెలిపారు. లోకాదాల సభ్యులు ఎంపికైన మేము పూర్తిస్థాయిలో రాజీ కేసులకు సంబంధించి త్వరితగత న్యాయం చేసేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని వారు తెలిపారు. లోక్ అదాల సభ్యులుగా నియామకం కావడం పట్ల స్థానిక న్యాయవాదులు గంగాధర్ గౌడ్, రాజేందర్,రాంచందర్, నారాయణ గౌడ్,జి కే రాములు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ పత్రాల పంపిణీ

**ఇటిక్యాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు అర్హులైన వారికి గ్రామ పంచాయితీ వద్ద ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు జింకలపల్లి గ్రామానికి చెందిన అలంపూర్ మార్కెట్ యార్డు డైరెక్టర్ రుక్మానందరెడ్డి,


గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాయకుడు భాస్కర్‌రెడ్డి, ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి శార ద ఆధ్వర్యంలో మహిళలకు సబ్సిడీ గ్యాస్ ప్రోసిడింగ్ లను పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన అందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సర్వేస్, పెద్ద మద్దిలేటి, వీరన్న, నారాయణ, మద్దిలేటి నాగరాజు, మహిళ లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ నిజాముద్దిన్

**కృష్ణ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** మండల నూతన మండల విద్యాధికారి నిజాముద్దిన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా అకాడమిక్ సంబంధించిన విషయాలపై చర్చించి, విద్యార్థుల హాజరు, వివిధ సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులను, గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎంఈఓ

అదేవిధంగా కృష్ణ మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంలో నిజాముద్దిన్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణగౌడ్ పాఠశాల మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మర్యాదపూర్వకంగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యంఆర్ అజయ్, ఉపాధ్యాయులు జ్యోతి, ఉమేష్, ప్రశాంతి, హనుమదాసు, వెంకటేష్, శివరాజ్, కుమారి కస్తూరి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మక్తల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మక్తల్ పిఎస్ఐ శివశంకర్ అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. కొంత


డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సప్ చేస్తూ వివరాలు అడుగుతున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్‌ఫోన్లలో ఎలాంటి లింక్స్ వచ్చినా కూడా ఓపెన్ చేయరాదన్నారు. ఆన్‌లైన్‌లో రుణాలను తీసుకోరాదని, ఆన్‌లైన్ రుణ యాప్‌ల ఉచ్చులో పడి మోసపోరాదని అన్నారు. ప్రజలు ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలు అయిన గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలని, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మసియోద్దిన్, హెడ్ కానిస్టేబుల్ లాల్‌సింగ్,పిసి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యామాల ద్వారానే సమస్యల పరిష్కారం....

**ఆత్మకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తేనే విద్యారంగ సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రాజన్న సిరాజు తదితరులు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభను ఈ నెల 30న హైదారాబాదులో జరగనున్న


పిడిఎస్‌యు గోడ పత్రికను విడుదల చేస్తున్న నాయకులు

నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో విదాన్యర్థులు తరలిరావాలంటూ స్వర్ణోత్సవ సభ గోడపత్రికను శనివారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 50 సంవత్సరాలుగా పీడీఎస్‌యు చేస్తున్న పోరాటాల ఫలితంగానే పలు విద్యారంగ సమస్యలను పరిష్కరించుకోగలిగామని భవిష్యత్తులో కూడా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా గుణాలు కలిగి ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో జరగనున్న పిడిఎస్‌యు 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభకు అధికంగా తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్టియు నాయకులు జిలాని పిడిఎస్‌పి నాయకులు సాయిచంద్ ,అనిల్,వెంకటేష్,గణేష్ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ కు విద్యార్థి ఎంపిక ...

**ఆత్మకూర్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న జి చరణ్ కుమార్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి విలేకరులకు తెలిపారు. వచ్చే నెల మూడవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఉమ్మడి


రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

మహబూబ్‌నగర్ జిల్లా నుండి చరణ్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గా తెలిపారు. అండర్ 17 విభాగంలో కొనసాగరం ఉన్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఆత్మకూరు విద్యార్థి ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి బాలరాజు ఫిజికల్ డైరెక్టర్ నరేందర్ తదితరులతో పాటుగా పలువురు పట్టణ ప్రముఖులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధనతో పనిచేయాలి...

**ఆత్మకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా సామాన్య ప్రజానీకానికి స్వేచ్ఛ స్వతంత్రాలు లభించాలంటే భగత్‌సింగ్ ఆశయ సాధనతో పనిచేయాలని సిపిఐ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. భగత్‌సింగ్ 117 వ జయంతిని పురస్కరించుకొని శనివారం రోజు ఆత్మకూరులోని సిపిఐ కార్యాలయ ఆవరణలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిత నంలోనే దేశభక్తిని నింపుకొని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం అసులు బాసిన భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర భారతదేశంలో కూడా ప్రజలు స్వేచ్ఛాయుత జీవనం కొనసాగించలేకపోతున్న విషయాన్ని గుర్తించి విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరూ భగత్ సింగ్ ఆశయాలు సాధించేందుకు పోరాటాల మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భగత్‌సింగ్ రాజగురు సుఖదేవ్ తదితరులు భరతమాత సంఖ్యలను తెంచేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లా వాన్యప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భగత్‌సింగ్ జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ జరుపుకునేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూ అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కనిమెట్టలో ఘనంగా భగత్ సింగ్ జయంతి**

**కొత్తకోట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో శనివారం భగత్‌సింగ్ 109 వ జయంతి వేడుకలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో మాజీ సర్పంచ్ గాదం రాణి ,పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ స్వాతంత్రకాంక్షను నిలువెల్ల నింపుకొని ఉద్యమంలో ఆంగ్లేయులపై ఎగిసిపడియువతను స్వతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన వీరుడు,భారతీయ పౌరులందరికి స్ఫూర్తిదాయకమైన భగత్‌సింగ్ అని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపా ధ్యాయులు సుజాత, కళ్యాణి ,వనజ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలే వేసి నివాళి అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**ఘనంగా భగత్‌సింగ్ జయంతి..**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** మండలంలోని అల్లిపురం గ్రామంలో శనివారం భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో భగత్‌సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం సభ్యులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రఘువరన్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని యువత గుండెల్లో రగిలించిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలకై పని చేయాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు కావాల్సిన ప్లేయింగ్ కిట్స్‌ను, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్‌బేగంకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఆశా కార్యకర్తలు, భగత్‌సింగ్ యువసేన అధ్యక్షులు అనిల్‌గౌడ్, ఉపాధ్యక్షులు టి.తిరుపతితో పాటు భగత్‌సింగ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.


భగత్‌సింగ్ జయంతిని జరుపుకుంటున్న నాయకులు


విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

### తక్కువ వేతనాలతో పనిచేస్తున్నాం..

## గిరిజన పాఠశాల, కళాశాల సిబ్బంది ఆవేదన

**గద్వాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో తక్కువ వేతనాలు ఇస్తున్నారని అక్కడ పని చేసే అధ్యాపకులు ఉపాధ్యాయులు ఆవేదన చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్లకు నెలకు 18000 వేలు , లెక్చరర్ 23000 ఇస్తున్నారని తెలిపారు. మాకు కూడా ఇతర గురుకులాలలో ఇస్తున్న జీతాలు ఇవ్వాలని డిమాండు చేస్తున్నారు. జీతాలు పెంచాలని ఈ పాఠశాల పనిచేసే ఉపాధ్యాయులు అధ్యాపకులు ప్రభుత్వానికి కోరుతున్నారు. ఇదిలా ఉండగా బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో టీచర్లకు 24000 వేలు, జూనియర్ లెక్చర్లకు 28000 ఇస్తున్నారని ఉపాధ్యాయులు అన్నారు. అదే విధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో టీచర్లకు 28000 వేలు, లెక్చరర్లకు 35000 ఇస్తున్నారని మైనార్టీ గురుకుల కళాశాలలో టీచర్లకు ఇచ్చే వేతనాలు అందరికి సమానంగా ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు అధ్యాపకులు, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో తక్కువ వేతనాలు ఇస్తున్నారని అక్కడ పనిచేసే అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆవేదన చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్‌కు నెలకు 18000 లెక్చరర్ 23000 ఇస్తున్నారని మాకు కూడా జీతాలు పెంచాలని ఈ పాఠశాల పనిచేసే ఉపాధ్యాయులు అధ్యాపకులు ప్రభుత్వానికి కోరుతున్నారు. ఇదిలా ఉండగా బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో టీచర్లకు 24000 జూనియర్ లెక్చరర్లకు 28000 ఇస్తున్నారని ఉపాధ్యాయులు అన్నారు. అదే విధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలో టీచర్లకు 28000 లెక్చరర్లకు 35000 ఇస్తున్నారని మైనార్టీ గురుకుల కళాశాలలో టీచర్లకు ఇచ్చే వేతనాలు అందరికి సమానంగా ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు అధ్యాపకులు ప్రభుత్వానికి డిమాండు చేస్తున్నారు.

## భగత్‌సింగ్ త్యాగాలను స్మరించుకుందాం..

**పెబ్బేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ పాల్గొని ఈ సందర్భంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో జ్వలించిన నిప్పు కనిక అని భగత్‌సింగ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.దేశ ప్రజల స్వతంత్ర కోసం విరోచితంగా పోరాడి తన ప్రాణాన్ని సైతం తృణపాయంగా వదిలేసిన భారతదేశ భగత్‌సింగ్ ను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ రామన్ గౌడు ,ఈరపాగ ఆంజనేయులు,మోతే రాములు, టి ఆశ్విని సత్యనారాయణ,మాజీ ఎంపీటీసి సభ్యులు మన్యం, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీష్ రెడ్డి,అశ్విని సత్యనారాయణ,కొంతం దయాకర్ రెడ్డి ఎస్సీ సెల్ నాయకులు దూపం సర్వేస్, శివ పార్వతి,విజయసింహారెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు బున్యదిపురం నరేందర్,సత్యనారాయణ రెడ్డి ,వల్లపురెడ్డి, రణధీర్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్వాల సాయి తేజ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, హేమంత్ రెడ్డి,పరమేష్,భారత్ కుమార్, దయానంద రెడ్డి, యుగేంధర్ రెడ్డి,రవి, నరేష్,గంధం అంజి,టి శివ,వెంకటరెడ్డి, నరేష్,వినోద్, వెంకటన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్ కురుమూర్తి, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భగత్‌సింగ్ కు నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

## హరిత భగీరథుడు ఎంఎస్ స్వామినాథన్‌కు ఘన నివాళులు

**పెబ్బేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కాం గ్రెస్ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్ స్వామినాథన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పాల్గొన్న పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు దేశంలో బియ్యం , గోధుమల, నూతన వంగడాలను సృష్టి స్తూ రైతులకు అనేక రకాల నూతన వంగడాలను పరిచయం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు ,రైతాంగానికి అనేక సేవలు చేసి న గ్రీన్ రివల్యూషన్స్ ఎంఎస్ స్వామినాథన్ చేసిన సేవలను ప్రశంసిస్తూ వారు చేసిన సేవలను గుర్తిస్తూ భారతరత్న ఇవ్వడం జరిగింది అని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ రామన్ గౌడు, ఈరపాగ ఆంజనేయులు,మోతే రాములు, టి అశ్విని సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్యం, మాజీ సర్పంచ్ సురేందర్, గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీష్ రెడ్డి, అశ్విని, సత్యనారాయణ , దయాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు దూపం , శివపార్వతి, జయసింహారెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్వాల సాయి తేజ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, హేమంత్ రెడ్డి,రమేష్, భారత్ కుమార్, దయానంద రెడ్డి, యుగేందర్ రెడ్డి, రవి , నరేష్, గంధం అంజి, టి శివ, వెంకటరెడ్డి, నరేష్, వినోద్, వెంకటన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్, కురుమూర్తి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భగత్‌సింగ్ కు నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

## గ్రామపంచాయితీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా

**ఇటిక్యాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా ఎన్నికల కమిషన్ ఆ దిశగా గ్రామపంచాయితీలో వార్డుల వారిగా పూర్తిస్థాయి ఓటర్ జాబితా ముసాయిదాను శనివారం మండల పరిధిలోని 29 గ్రామపంచాయితీలలో ఆ గ్రామాల పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి పూర్తిస్థాయి వార్డులవారిగా ఓటర్ జాబితా ముసాయిదా ను విడుదల చేసి గ్రామపంచాయితీలలో ఆ గ్రామాల పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి పూర్తిస్థాయి వార్డుల వారిగా ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేసి గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచారు. అసెంబ్లీ ఓటరు జాబితా ప్రకారం గ్రామపంచాయితీలలో వార్డుల వారిగా ఓటరు జాబితా ముసాయిదాను ఈనెల 13న విడుదల చేయగా అందులో ఏవైనా ప్రజల నుండి అభ్యంతరాలు ఉంటే 14వ తేది నుండి 21వ తేది వరకు అభ్యంతరాలను పంచాయితీ కార్యదర్శులకు ఫిరానయదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వార్డులలో ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి జాబితాను పకడ్బందీగా తయారుచేసిన అనంతరం శనివారం గ్రామపంచాయితీలో వార్డుల వారిగా ఓటరు జాబితాను గ్రామాల పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ హజార్ మోహియుద్దీన్ తెలిపారు. ధర్మవరం గ్రామంలో ఆయన ఓటరు జాబితా ముసాయిదా విడుదల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే ఉదండాపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి కౌసల్య, గ్రామ ప్రజలతో కలిసి 10 వార్డుల వారిగా ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేశారు.


ఉదండాపూర్ గ్రామంలో వార్డులవారిగా ఓటరు జాబితాను విడుదల చేసిన పంచాయితీ కార్యదర్శి కౌసల్య

### మున్సిపాలిటీ అనుమతి లేకుండా

## కేబుల్ పనులు నిర్వహించొద్దు

**తాగునీటి సమస్యలు వస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గతకొన్ని రోజులుగా త్రాగునీరు రావడం లేదు. మక్తల్‌లో కేబుల్స్ పాడయ్యాయని త్రవ్వుతూ, మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను పోగొట్టారని తెలిసి, వారిని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఉండేదే లేదని అన్నారు. ఇంకోసారి మున్సిపాలిటీలో అనుమతి లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

### అదనపు కలెక్టర్‌కు

## మోడల్ స్కూల్ విద్యార్థుల గోడు


అదనపు కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న రవి

**కొత్తకోట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం అమడబాకుల లోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు టిజివిపి జిల్లా అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో తమ సమస్యలను అదనపు కలెక్టర్ మెంచు నగేష్ (రెవెన్యూ) దృష్టికి తీసుకెళ్లారు. కొత్తకోట పట్టణం నుండి నిత్యం విద్యార్థులు మోడల్ స్కూల్ కు ఆర్టీసీ బస్సు ద్వారా వెళ్లుతుంటారు. అయితే దాదాపు 650 విద్యార్థుల సంఖ్య వుంటే దానికి తగిన బస్సు సౌకర్యం లేకపోవడంతో ,బస్సులు ఉదయం, సాయంత్రం వేళ్లలో ఓవర్ లోడుతో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నమని, ఆర్టీసి అధికారులకు వినతి చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో చివరకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు టిజివిపి జిల్లా అధ్యక్షుడు రవియాదవ్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఆర్థిక సహాయం


మృతుడి భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలు

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సురాయపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ సాగర్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మృతి చెందాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలస్వామి టిఆర్ఎస్ కార్యకర్త మృతి చెందిన విషయాన్ని విదేశాలలో ఉన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాడు.మృతుడి కుటుంబానికి తక్షణసాయంగా 5000 రూపాయలు పంపించాడని మృతుని కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకొని అండగా ఉంటామని చెప్పారు. గ్రామానికి చెందిన పరమేశ్వర్ గౌడ్ ,విష్ణువర్ధన్ గౌడ్, బండారు నారాయణ,రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, మోహన్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో మరింత భద్రత



సిసి కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాలలో మరింత భద్రత, సమగ్రత సమాజశాంతి, శాంతి భద్రతలు మెరుగుపడే అవకాశం ఉంటుందని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నారాయణపేట మండలం బైరంకొండ గ్రామ రైతు వేదిక వద్ద సిసి కెమెరాల ఆవశ్యకత వాటి ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల సీసీ కెమెరాలు నేరాలకు అడ్డుకట్ట వేస్తాయని చుట్టు కెమెరాలు ఉన్నాయని తెలుసుకుని దొంగతనాలు ఇతర అసాంఘిక నేరాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు. గ్రామంలోని ప్రధాన మార్గాలలో, చౌరస్తాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా పర్యవేక్షించడం ద్వారా అక్కడ భద్రత మెరుగుపడుతుందన్నారు. గ్రామాల్లోని సిసి కెమెరాలను పోలీస్ స్టేషన్లో జియో ట్యాగ్ చేయడం వల్ల గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే త్వరితగతిన చేరుకుని శాంతి భద్రతలు పరిరక్షించ వచ్చని ఎస్సై సూచించారు.కార్యక్రమంలో ఎస్సై గాయత్రి, గ్రామ పెద్దలు సాయిలున్న, వాది రాజు, భీమ్, సిద్దిరాంరెడ్డి, రాంచందర్, రామకృష్ణ, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సి గురుకుల పాఠశాల, కళాశాలలో టీచర్స్‌కు వేతనాలివ్వాలి




వేతనాలు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

**గద్వాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఉన్నా ఎస్సీ గురుకుల పాఠశాల/ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైమ్ సిబ్బందికి నాలుగు నెలల వేతనాలు విడుదల చేయాలని ఉపాధ్యాయులు,అధ్యాపకులు కోరుతున్నారు. ఎస్సీ గురుకుల పాఠశాల/ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నా పార్ట్ టైమ్ సిబ్బంది విద్యాసంవత్సరం ప్రారంభం నుండి అనగా జూన్ నుండి ఇప్పటి వరకు జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే పండగలు దసరా, దీపావళి కుటుంబ సభ్యులు మధ్య జరుపుకోవాలంటే జీతాలు వీడుదల చేయాలని కోరుతున్నారు. జీతాలు విడుదల కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్నా అన్ని ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాలల పార్ట్ టైమ్ సిబ్బంది అందరూ భోజన విరామ సమయంలో శనివారం నిరసన తెలిపారు. వెంటనే జీతాలు విడుదల చేయాలని జోగులాంబ గద్వాల్ పార్ట్ టైమ్ సిబ్బంది జిల్లా అధ్యక్షులు వెంకటేష్, నాగరాజు, మసూద్, ఉప్పల్ వెంకటేష్, ఆనంద,దేవప్ప, నరేశ్,మునీశ్వమ్మ,రాజు,రేవతి, ప్రతిభ,వాణి, అరుణ,వెంకటేశ్వర్లు, దేవన్న, గుడిసాబ్, సురక్షిత, మద్దేశరి,బలరాముడు, జిల్లా వ్యాప్తంగా పార్ట్ టైమ్ సిబ్బంది అందరూ ఈ నిరసనలో తెలిపారు.

## తుది దశకు చేరుకున్న ఓటర్ల జాబితా



కారుకొండలో ఓటరు లిస్టున్న ప్రదర్శిస్తున్న పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు

**బిజినపల్లి, సెప్టెంబరు 28 ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డు ల వారిగా ఓటరు జాబితా తయారీ ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. శనివారం ఆయా గ్రామాల్లోని నోటీస్ బోర్డుల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచారు. పంచాయతీల్లో జనాభా ఆధారంగా వార్డులు ఎన్ని ఉండాలనే ఉన్నతాధికారులు నిర్దేశించారు. 2011 జనాభాను పరిగణనలోకి తీసు కుని వార్డుల సంఖ్యను నిర్ధారించడంలో ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయింది. గ్రామంలో ఉన్న ఓటర్ల సంఖ్య, అన్ని వార్డుల్లో సమానంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వార్డుల వారిగా ముసాయిదా జాబితాను రూపొందించి ఆయా గ్రామాల ప్రజలకు అందు బాటులో ఉంచారు. వార్డుల వారిగా జాబితా తయారు చేయటంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకున్నారు. కార్యదర్శులకు ఎదురయ్యే సమస్యలు, సందేహాలను ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తీర్చడంతో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తుది జాబితాను గ్రామ పంచాయతీలోని నోటీస్ బోర్డుల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచారు. కారుకొండ గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ మహేశ్వర్‌సింగ్, బిఎల్‌ఓలు హైమావతి, యాదమ్మ,అంగన్‌వాడి కార్యకర్త అనసూయ,గ్రామస్తులుమావిళ్లవిష్ణు, మల్లేష్,హరీష్ పాల్గొన్నారు

## డిసిసిబి అభివృద్ధికి కృషి చేస్తా

### సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ ఆలస్యం : డిసిసిబి చైర్మన్ మామిడిపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మామిడిపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

**పాన్‌గల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్ర బ్యాంకును అభివృద్ధి లోకి తీసుకోస్తానని ఇటీవల డిసిసిబి చైర్మన్‌గా ఎన్నికైనా మామిడిపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 77 సంఘాలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే 20 కి పైగా బ్యాంకులు పనిచేస్తున్నాయని ఇకముందు కూడా అనేక సేవలు వినియోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కేవలం సాంకేతిక కారణా లతో ఆగిపోవడం జరిగిందన్నారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల ద్వారానే సహకార కేంద్రాలు అభివృద్ధి సాధించాయని అన్నారు. అలాగే ఇకముందు ఇల్లు కట్టుకునే వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీంతో పాటుగా రైతు 2 లేదా 3ఎకరాల పొలం ఉంటే కర్శక రుణం, ఎడ్యుకేషన్ లోన్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు వీటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇవే కాకుండా రైతులకు అన్ని రకాల సేవలను అందజేసేందుకు సొసైటీ ముందుంటుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇకముందు తగు చర్యలు తీసుకుంటున్నారు. తాను చైర్మన్ అయినఒక నెలలోనే 360కోట్లు ఉన్నడిపాజిట్లు 400 కోట్లకు పెంచడం జరిగిందన్నారు .రైతులు కూడా ఇతర బ్యాంకులను కాకుండా సొసైటీ బ్యాంకులపై నమ్మకం కలిగించేందుకు వరి కొనుగోలు కేంద్రాలు సబ్సిడీపై ఎరువులు విత్త నాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలయ్యతో పాటు పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు సమాజానికి చేసిన కృషిని గౌరవించాలి

### గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు 2024 లో భాగంగా నేటి యువతరం కి వివేకం, తెలివితేటలతో పాటు పెద్దలు సమాజానికి చేసిన కృషిని గౌరవించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్ నందు మహిళా, శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణలోనికి తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో సమస్యలు చర్చించి వృద్ధుల దినోత్సవం జరుపుకోవాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. గ్రామసభలో తల్లిదండ్రులు వయోవృద్ధులు పోషణ మరియు సంక్షేమ చట్టాల గురించి అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులపై బాధ్యతగా ఉండాలని పెద్దలను గౌరవించాలని అన్నారు. అదే విధంగా పాఠశాలలలో ఉపాధ్యాయులు పిల్లలకు పెద్ద పట్ల గౌరవంగా ఉండేలా నేర్పించాలని అన్నారు. సమావేశం అనంతరం జిల్లా సంక్షేమ అధికారి సునంద వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమం పై సమావేశంలో ఉన్న అందరితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాం చందర్, డి డబ్ల్యుఓ సునంద, ఎస్సై శ్రీనివాస రావు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, న్యాయవాదులు వరలక్ష్మి, రాజేందర్, సిడిపిఓ సుజాత వెంకటేశ్వరి సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.




వయో వృద్ధుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

# సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

### జిల్లా న్యాయసేవాసమితి చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కే.కుశ



సమావేశానికి హాజరైన ప్రజలు



జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పత్రం అందిస్తున్న జిల్లా న్యాయమూర్తి కుశ

**గద్వాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్ ల సేవలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కే.కుశ ప్రజలకు సూచించారు. శనివారం గద్వాల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి కె.కుశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ .జాతీయ లోక్ అదాలత్‌ను ఒక పండుగలా భావించాలనీ, అందరూ తమ పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ వేగంగా, తక్కువ ఖర్చుతో, రెండు పక్షాల మధ్య అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని తెలిపారు. ఇరువై ఏళ్ల తరబడి కోర్టులో కొనసాగే వివాదాలను రాజీ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని వివరించారు. కోర్టు వ్యవస్థపై పెండింగ్ కేసుల భారం తగ్గించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ భూముల కొనుగోలులో వచ్చే వివాదాలు గురించి వివరిస్తూ, భూమి కొనుగోలు చేసే ముందు సర్వే చేయించడం, అలాగే రిజిస్ట్రేషన్ పూర్తి చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. భూమి కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం వలన అందే వల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "చట్టాల పై అవగాహన లేకపోవడం మినహాయింపు కాదని " అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కు నివేదన పంపి, అవసరమైన సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కోర్టు పరిధిలో ఏర్పాటు చేసిన ఈ – సేవా కేంద్రం లో ప్రజలు ఫోన్ ద్వారా వవారి కేసు స్థితిని తెలుసుకోవచ్చని కోర్టుకు ప్రతిసారి వచ్చే అవసరం లేదని వివరించారు. కోర్టు సమాచారాన్ని సులభంగా ప్రజలకు అందించే ఈ సదుపాయం ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటివరకు 5200కి పైగా కేసులు విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని, ఈవిజయానికి పోలీసు, బార్ అసోసియేషన్ బ్యాంకు ప్రతినిధులు ఎంతో సహకరించాలని తెలిపారు. లోక్ అదాలత్ వేదిక ద్వారా ప్రజలు తమ వివాదాలను చట్టపరంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో వివాహ సమస్యలు, డబ్బు వివాదాలు మరియు రాజీ ద్వారా పరిష్కారమైన కేసుల వారికి ప్రత్యేక అవార్డులు అందజేశారు. రోడ్డు ప్రమాద బాధితుడు కుటుంబానికి రూ.8,85,000 రూపాయలు పరిహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ్‌నాయక్, బార్ అసోసియేషన్ కౌన్సిలర్ ప్రెసిడెంట్ రఘురామ్‌రెడ్డి, సెక్రెటరీ షాహీహుల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదాచారి, సిఐ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్

■ దేవరకద్ర ఎంఈఓ బలరాం ■ లక్ష్మీపల్లిలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



మాట్లాడుతున్న ఎంఈఓ బలరాం

**దేవరకద్ర, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ క్రమశిక్షణతో చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం అన్నారు. దేవరకద్ర మండలం నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన బలరాం శనివారం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల తరగతి బోధన, తరగతుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎంఎంఏ బాసిద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలోఎంఈఓ బలరాం మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు అక్షయపాత్ర ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠ్య పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు సైతం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలుబాసిద్,మురళీకృష్ణ, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, ఎస్.కల్పన, అస్రఖాద్రి, దోమశంకర్, సుజాత, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లోనే ప్రజావాణి

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం తన ఛాంబర్‌లో విలేఖరులతో మాట్లాడుతూమండలంలోని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకోవచ్చని ఎంపిడిఓ తెలిపారు.

## ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




రక్తదానం చేస్తున్న యువకులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** కామ్రేడ్ షాహిద్ భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకు ముందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ఎస్సై వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కేంద్రంలో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగాజరుపుకున్నారు.కార్యక్రమంలో వెంకట్రాం రెడ్డి, బలరాం,బాలరాజు, మహ్మద్‌అలీ,ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు నరహరి, మాజీ ఎంపిపి నరసప్ప, బాల్‌రెడ్డి, హనుమంతు, నర్సింలు మాణిక్యప్ప, భీంశప్ప, కాశప్ప తదితరులు ఉన్నారు.

## పెస్టిసైడ్ దుకాణాల తనిఖీ



**బిజినపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని యంగ్ ఫార్మర్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి క్రిమి సంహారక మందుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మూడు శాంపిల్స్ తీసి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మలక్‌పేట్ ల్యాబ్‌కి పరీక్ష నిమిత్తం పంపనున్నట్లు ఏఓ తెలిపారు. ప్రతి రైతు తానుకొనుగోలు చేసేపురుగు మందులకు సంబంధించిన రసీదును తప్పక పొందాలని దుకాణదారు సంబంధిత రైతులకు రసీదులను కొనుగోలు చేసిన తేదీతో అందించాలని సూచించారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

**పెబ్బేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం రోజు నవయుగ కవి చక్రవర్తి,పద్మభూషణ్,కవి కోకిల, కళ ప్రపూర్ణ, కవిత విశారద, కవి దిగ్గజ, గుర్రం జాషువా జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితియతృతీయ బహుమతులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు సురేష్, విజయ్‌కుమార్,రామచందర్,చంద్రశేఖర్‌విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామినాథన్‌కు ఘన నివాళి

### వ్యవసాయం కోసం నిరంతరం కృషి చేశారు : కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

**కొత్తకోట సెప్టెంబర్28 ప్రభాతవార్త:** భారత హరిత విప్లవ పితామహుడిగా పేరుందిన వ్యవసాయ శాస్త్రవేత్త భారతరత్న అవార్డు గ్రహీత ఎంఎస్ స్వామినాథన్ వర్ధంతి కిసాన్ సెల్ అధ్వర్యంలో శనివారం రాజకీయాలకు అతీతంగా కొత్తకోట మండలంలోని విల్లెం కొండ గ్రామంలో రైతులతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1960 లో భారతదేశం ఆహార ధాన్యాల కోరతకు దారితీసి కరువు అంచున ఉన్నప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తగా స్వామినాథన్ అధిక దిగుబడి గల విత్తనాలను అభివృద్ధి చేసి భారత దేశాన్ని హరిత విప్లవంగా దారిలోకి తెచ్చి వివిధ వ్యవసాయ పరిశోధన ప్రయోగాలతో విత్తన అభివృద్ధి చేసి ప్రతి మెతుకుపై ఆయన పేరు కనిపించేలాగా నిలిచిందని అన్నారు. స్వామినాథన్ వ్యవసాయ శాస్త్ర రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు ప్రశంసలు పొందారని భారత దేశంలో వ్యవసాయ రంగాన్ని బ్రతికించడానికి అనేక సమస్యలపై ఆయన పలు సూచనలు చేసి వ్యవసాయ వస్తువుల నాణ్యత, వ్యయ పోటీ తత్వాన్ని ప్రపంచవ్యాప్త పోటీగా మార్చడానికి, అంతర్జాతీయ ధరలు గణనీయంగా పడిపోయినప్పుడు రైతులను దిగుమతుల నుండి రక్షించడం,వ్యవసాయ పర్యావరణ పునాదులను సమర్థవంతంగా పరిరక్షించడానికి ఆయన వ్యవసాయం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వాస్ దేవారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, గొల్ల బాబన్న, విండో డైరెక్టర్ గిన్నె శ్రీనివాస్‌రెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి ,విష్ణు, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్,మాజీ సర్పంచులు సాయిరెడ్డి,గోపాల్ నాయక్, రామచంద్రయ్య, రాఘవేందర్‌గౌడ్,రవీందర్‌రెడ్డి, గోపాల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి



సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు కోరుతూ నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల సేవ సమితి సభ్యులు

**బిజినపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** భారత దేశ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తిరుమల దేవాలయం లడ్డు కల్తీ సంఘటనపై చర్యలు తీసుకోవాలని శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ సర్పంచ్ అంతటి రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా లడ్డు కల్తీ విషయంలో బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించి గోవధను నిషేధించాలని కోరారు. హిందూధర్మ పరిరక్షణకై ఛత్రపతి శివాజీ పుట్టిన రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ శ్రీరాములుకు హిందూసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి జానకిరామ్, బాలరాజు, శ్రీనివాసరాజు, నాగేశ్వర్,సాయిబాబా, వినోద్‌కుమార్, మహేష్, నాగేందర్, రాజు, తిరుపతయ్య, రఘుబాబు, భీమ్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా కోర్టు కేసులు పరిష్కారం

### వనపర్తి జిల్లా సెక్షన్స్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ యం.ఆర్ సునీత



జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన దృశ్యం

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్28 ప్రభాతవార్త:** కక్షిదారులు రాజిమార్గం ద్వారా కోర్టు కేసులు పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ సరైన వేదిక అని వనపర్తి జిల్లా సెక్షన్స్ జడ్జి ,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ యం.ఆర్ సునీత సూచించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు శనివారం ఉదయం వనపర్తి కోర్టు ఆదేశాల మేరకు శనివారం ఉదయం వనపర్తి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌తో పాటు ప్రపంచ డెఫ్ డే(వినికిడి లోపం) కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు,ఉచిత ఈ.ఎన్.టి.చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయవాదులు, అడ్వకేట్ లతో పాటు జాతీయ లోక్ అదాలత్ కు వచ్చిన కక్షిదారులు వైద్య పరీక్షలు,వినికిడి సమస్యలు పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా సెక్షన్స్ జడ్జి మాట్లాడుతూ చిన్న చిన్నగొడవలు ,బ్యాంకు రుణాలు, భార్యాభర్తల కేసులు, సివిల్ కేసులు వంటి వాటివల్ల మనశ్శాంతి లేకుండా ఉంటుందని,ఇరువురు కక్షిదారులు ఒక్క అడుగు కిందికి దిగి రాజీపడి కేసు ఉపసంహరించుకుంటే ఇద్దరికి మనశ్శాంతి,ఆరోగ్యం ఉంటుందన్నారు. రాజీ మార్గం ఉంటే కోర్టు కేసులు లేకుండా ఉండొచ్చని తెలిపారు. కక్షిదారులు అంగికారానికి వస్తే కేసు పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదిక అవుతుందని తెలిపారు. జిల్లాలోని కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం నాడు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అమరచింత, వనపర్తి కలిపి 2944 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇందుకు గాను 1,00,94,896ల రూపాయలు కాంపెన్షన్ అవార్డు అయినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,డా.జయ చంద్రమోహన్ మాట్లాడుతూ మంచి ఆహారం,వ్యాయామం,యోగా ఆచరించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని సూచించారు. అదేవిధంగా సమాజంలో డి.జే లు అత్యధిక సౌండ్ పొల్యూషన్ వల్ల వినికిడి సమస్యలు వస్తున్నాయని హెచ్చరించారు. రెండు సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు ఏదైనా అనుమానం ఉంటే వినికిడి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రినిఇపల్ సీనియర్ జడ్జి వి. రజనీ, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మోహన్ కుమార్ యాదవ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిబండారి శ్రీలత, రెండవ జూనియర్ సివిల్ జడ్జి వై.జానకి, ఉత్తరయ్య, శ్రీదేవి, అడ్వకేట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 176 కేసుల పరిష్కారం

**ఆత్మకూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోకదాలలో భాగంగా 176 కేసులు పరిష్కారమైనట్లుగా లోక్ అదాలత్ సభ్యులు ఏ భాస్కర్‌రెడ్డి అశోక్ రావు విలేకర్లకు తెలిపారు ఇలా తరబడి కొనసాగుతున్న కేసులను ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్నటువంటి లోకదాలతో కక్షిదారులు పాల్గొని. తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు

**IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.S.No. 176 of 2022**

Between:
**Pediripati Narsimlu Goud & Another.** ...Plaintiff
And
**P Ramaiah (No Lrs of P.Ramaiah) And 67 Others.** ...Defendants

To,
**9. B.K. Krishna,** S/o. B.K. Kistanna, aged about 55 years, Occ: Business, R/o.H.No.126, Erravally, Pudur, Mahaboobnagar, Telangana-509 125 **....Defendant No.9**

Whereas Plaintiffs filed the above suit against you for partition of agriculture land in Sy.No.48, 49, 50, 51, 57 and 60 total extent of Ac.06.22 gnts, situated at Kishanguda Village, Shamshabad Mandal, R.R.District and declare the your registered documents as null and void. The above suit is posted to **15-10-2024** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with defense if any at 10.30 A.M., on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**T.B.B. KRISHNA MOHAN,**
**Advocate**
H.No.6-3-788, N.G.O's Colony, Vanasthalipuram, Hyderabad.70
**Counsel for the Plaintiff**

## విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన

**బిజినేపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, బిజినేపల్లి కస్తూర్బాగాంధీ విద్యార్థులకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి, టీకాలు, నివారణ చర్యలపై జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వెంకట్‌దాస్ అవగాహన కల్పించారు. రేబిస్ వ్యాధి కుక్కకాటు, పిల్లి,కోతి, గబ్బిలం కాటుతదితర జంతువుల ద్వారా మానవునికి సోకుతుందని అన్నారు. సాధారణంగా ఇంటిలో పెంచుతున్న కుక్కలు, వీధులలో పెరుగుతున్న కుక్కలకు తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు. రేబిస్ వ్యాధి కుక్క లాలాజలం ద్వారా మానవునికి కాటు అయినప్పుడు చర్మం నుండి రక్తం ద్వారా ప్రవేశించి వ్యాధి వస్తుందని అన్నారు. కుక్క కాటు జరిగిన స్థలంలో ధారగా నీటితో సబ్బుతో శుభ్రపరచుకోవాలని తద్వారా 90 శాతం వ్యాధి సోకడం నివారించవచ్చని అన్నారు. రేబిస్ వ్యాధి లక్షణాలు హైడ్రోఫోబియా, నీటికి భయపడడం, గాలివీచడం, భయపడడం, నీటి శబ్దానికి విపరీత భయభ్రాంతులకు గురవుతారని అన్నారు. వ్యాధి సోకిన మానవుడు కుక్క మాదిరిగా ప్రవర్తించడం పిచ్చిగా ఉండడం విపరీత భయాందోళనలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. కుక్క కాటు నివారణకు తప్పనిసరిగా యాంటి రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో ఉచితంగా వేయించుకోవాలని అన్నారు. వారి తీవ్రతను బట్టి నాలుగు దోసులు వేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, కళాశాల, పాఠశాల ప్రాంగణంలో పొగాకు వాటి ఉత్పత్తుల వినియోగం పూర్తి నిషిద్ధమని, వాటిద్వారా క్యాన్సర్లు, శ్వాసకోశ వ్యాధులు తీవ్ర మరణానికి గురి చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు చెవిటితనం సోకే విధానం, నివారణ చర్యలు ప్రత్యేక అవగాహన కల్పించారు. తీవ్రమైన శబ్దాలు వినుట, తరచుగా హెడ్ ఫోన్స్ వినియోగం, డిజె సౌండ్స్, చెవిలో మలినం తీయుటకు తరచుగా పిన్నీసులు, పుల్లలు వినియోగించడంతో కర్ణబేరి దెబ్బతినే అవకాశం ఉంటదని, తద్వారా చెవుడు సంభవిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు,పి.రమేష్‌కుమార్, బాదం రాజేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి,గోవర్ధన్,సువర్ణ, అరుణ,కళాశాల కెజిబివివిద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**లింగాల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని బిజెపి మండలాధ్యక్షులు యాదగిరి సలేశ్వరం విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయడానికి రూ. 31 వేల కోట్లు అవసరమని ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క చెప్పినప్పటికి రూ. 18 వేల కోట్లు కేటాయించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సగం మంది రైతులకు పైన రుణమాఫీ చేయలేదని అన్నారు. అమలు చేయలేని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో చెలగాట మాడుతుందని విమర్శించారు.రుణం తీసుకున్న ప్రతి రైతుకు పూర్తిగా ఎలాంటి షరతులు లేకుండారుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంతో ఉన్నారని, రైతుల పక్షాన బిజెపి ప్రభుత్వం అండగా నిలిచి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణకు యువత పాటుపడాలి

**తెల్కపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు కామ్రేడ్ సర్దార్ షాహిద్ భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ముందుకు సాగాలని సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవిందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో భగత్‌సింగ్ 117వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూర్యశంకర్‌గౌడ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అవుట వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బాలపీరు, సిఐటియు మహేష్, గౌరెడ్డిపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి దస్తగిరి, మాజీ సర్పంచ్‌వెంకట్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, భీముడు, లాలు పోస్టల్‌ఎంప్లాయిస్ శంకర్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## శనేశ్వరస్వామికి తిల,తైలాభిషేక పూజలు

**బిజినపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** నంది వడ్డెమాన్ గ్రామంలో శనివారం శ్రీసార్థా సప్త జేష్టమాత సమేత శనేశ్వరస్వామికి ప్రత్యేకంగా తిల, తైలాభిషేకాల పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిల, తైల అభిషేక పూజలు చేశారు. బ్రహ్మసూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్య ఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి, జిల్లెడు ఆకులతో స్వామివారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓను సవరణ చేయాలి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం విడుదలైన జిఓ 25 అని సవరణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జాక్టో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అన్ని పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 25 శాస్త్రీయంగా లేదని జిఓ ఆధారంగా ఉపాధ్యాయుల సరుబాటు వద్దని ఆ జిఓను సవరణ చేయడమే ముద్దు అని వారు పేర్కొన్నారు. 11 నుండి 60 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులకే బోధించడం అనేది కష్టసాధ్యమన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున బోధనకు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఒకవైపు 2008 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని అదేవిధంగా కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి, ఇప్పుడు ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్దీకరించటంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సర్దుబాటు అంశంపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని జాక్టో కోరుతుందని వారు అన్నారు. ఇటీవల మండలాలకు విద్యార్థి కాలనీ నియమించడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మండల విద్యాధికారుల నియామకాల్లో సీనియార్టీని పాటించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తొందరపడకుండా అందరితో చర్చించి సముచిత నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు, జాక్టో ప్రతినిధులు హనుమంతురెడ్డి, పోకల సతీష్, నరెందర్‌రెడ్డి, కృష్ణయ్య, పోకల సృజన ధనలక్ష్మీ, రజాక్, శంకర్, కట్ట నరసింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సైన్స్ మేళా, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**గద్వాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** విద్యాతో పాటు సైన్స్ మేళా, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. శనివారం జిల్లాలోని స్థానిక మహారాణి , ఆదిలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు ఏర్పాటుచేసిన జిల్లా యువజన ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ మేళా ద్వారా సైన్స్‌లో ఉన్న పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం, వివిధ సాంకేతిక అవిష్కరణలను పరిచయం చేయడం, యువతను పనిశోధన,ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువ జనోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు అభినందనలు తెలిపారు. రాబోయే తరానికి కూడా స్ఫూర్తి దాయకంగాఆ ఉంటుందని అన్నారు. అదేవిధంగా జానపదాలు నృత్యాలు, జానపద గేయాలు, కథ రచన , కవిత్వం, సైన్స్ డ్రామా హస్తకళ, వస్త్రకళ పోటీలను నిర్వహించి ఆ పోటీలలో ప్రథమ స్థానం పొందిన వాళ్లకు సర్టిఫికెట్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్, క్రీడా అధికారి ఆనంద్, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టరు ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర 100 రోజుల పాటు, 1000 కిలోమీటర్ల మేర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర 2024 అక్టోబర్ 2న అలంపూర్‌లోని జోగులాంబ దేవాలయం నుంచి ప్రారంభమై 1000 కిలోమీటర్ల దూరం 100 రోజుల పాటు సాగునుంది ఈ యాత్ర 2025 జనవరి 12న అచ్చంపేట నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉమామహేశ్వర దేవాలయం వద్ద ముగుస్తుందని తెలపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో పిల్లల భవిత కోసం డా. శివార్చక విజయకుమార్ విశ్రాంత జిల్లా విద్యశాఖాధికారి సారథ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలపారు. ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం మద్యం, మత్తు మందుల వాడకాలను నివారించడం స్వదేశీ వైద్యాన్ని ఆయుర్వేదం ఆదరించడం సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, యోగా పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం ప్రకృతి పర్యావరణం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, పని సంస్కృతిని పెంపొందించడం, అలాగే సత్యం, అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించడానికి అడుగులు వేయడమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పాదయాత్ర ప్రజలకు నూతన శక్తి, స్ఫూర్తిని అందించడంతో పాటు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పండిత్ పరిషత్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్, ఎం.యన్ విజయకుమార్, గెజిటెడ్ హెడ్ కే. నాగరాజు బి. వెంకటేష్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.సి నరసింహాలు తదితరులు పాల్గొన్నారు.

మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు

# ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలి

◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. ఇందుకు గాను అన్ని కళాశాలలు, విద్యా సంస్థల్లో వర్క్‌షాపులు నిర్వహించాల్సిందిగా ఆమె ఆదేశించారు. వచ్చే గురువారం నుండి ఒక కళాశాలలో వర్క్‌షాపు నిర్వహించాలని ఆమె చెప్పారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతినెల మామూలు సమీక్ష సమావేశం నిర్వహించకుండా వచ్చేనెల నుండి ప్రతి గురువారం ఒక కళాశాలలో గంటన్నర పాటు వర్క్‌షాపు నిర్వహించాలని అన్ని కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని, అలాగే విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీల వంటివి నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రత్యేకించి కళాజాత ద్వారా అవగాహన కల్పించాలని, ఇదే సమయంలో యువ టూరిజం క్లబ్బులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆ రోజు తనతో పాటు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పి, జిల్లాలోని ముఖ్యమైన అధికారులు ఆ కళాశాలకు వెళ్లి అవగాహన చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేనెల 17న పాలమూరు విశ్వవిద్యాలయంలో, 24న నర్సింగ్ కళాశాలలో కార్యక్రమాలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములునాయక్, డిఆర్‌ఓ రవికుమార్, డీఈఓ రవిందర్ హాజరయ్యారు.

# రేబిస్ వ్యాధిపై అవగాహన అవసరం

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** రేబీస్ వ్యాధికి చికిత్స లేనందున, రేబిస్ వ్యాధి నివారణపై విస్తృత అవగాహన అవసరమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష అన్నారు. శనివారం ప్రపంచ జూనోసిస్(రేబీస్) దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అవగాహన సదస్సుకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైన వ్యాధి రేబీస్ వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధికి చికిత్స లేనందున నివారణ ఒక్కటే మార్గమన్నారు.రేబీస్ వ్యాధి పట్ల పెంపుడు కుక్కల యాజమానులకు విస్తృత అవగాహన కల్పించేలా అధికారులు కృషి చేయాలన్నారు. పెంపుడు కుక్కల యజమానులు అందరు తప్పనిసరిగా తమ కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోకుక్కల జోలికి వెళ్లరాదని,కుక్కలకు హింసించరాదని, కుక్క కాటుకు గురైనప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని డాక్టర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థులకు కుక్క కాటు వల్ల జరిగే అనార్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అవగాహన గోడ పత్రికను విడుదల చేశారు. అంతకు ముందు కలెక్టర్ కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాలను కలెక్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వండేమధ్యాహ్న భోజన నాణ్యతతో పాటురుచికరంగా ఉండాలని వంట మనుషులను ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ అకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం,జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్, డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కేసుల నుంచి కక్షిదారులకు పూర్తి స్థాయి విముక్తి

**-జాతీయ లోక్ అదాలత్‌లో 18,168కేసులు పరిష్కారం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన కేసుల నుంచి కక్షిదారులకు పూర్తి స్థాయి నేడు విముక్తి లభించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా 3వ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 18,168 కేసులు పరిష్కరించి రూ.38,47,389 లక్షలను కక్ష్యిదారులకు చెల్లించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కోర్టు స్థానాల్లో 10 బెంచీలు ఏర్పాటు చేసి 3వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ 3వ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకున్నారు.అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మౌనిక, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ మమతరెడ్డి,2వ అదనపు జూనియన్ సివిల్ జడ్జీ శ్రీనిధి, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంక్, ఇన్సూరెన్స్ అధికారుల సమక్షంలో ఇరుపక్షాలు రాజీ పడ్డ కేసులను పరిష్కరించడమైందని న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కార మార్గంలో అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.రాజీ మార్గమే ప్రతి ఒక్కరికి రాజమార్గమని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా కోర్టుల న్యాయమూర్తుల సమక్షంలో కేసులపరిష్కారం నిర్వహించారని తెలిపారు.కార్యక్రమంలో కక్షిదారులు,బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీస్, బ్యాంక్, ఎక్సైజ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## జిఓ 23ను సవరించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు 25ను సవరణ చేయాలని, బదిలీ కాబడి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా సర్దుబాటు చేయాలనే తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి మహబూబ్‌నగర్ జిల్లా కమిటి పిలుపు మేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేష్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్ మాట్లాడుతూ జిఓ 25ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, బదిలీల పదోన్నతుల అప్పీళ్లను సానుకూలంగా పరిష్కరించాలి.బోధనేతర పనుల నిమిత్తం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు నియమించాలి. ఆంగ్లము, తెలుగు మీడియం ఉన్న పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణమ్మ, శ్రీశైలం, ఉమాదేవి, కనకమ్మ, శంకర్, ఖాదరయ్య, విజయలక్ష్మి, శివరాజ్,నరేష్, అజయ్,సంధ్యారాణి, కురుమయ్య, నాగమద్దిలేటి వామన్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నారాయణపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలోవిద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్‌హెల్త్ అసిస్టెంట్‌శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ భరత్‌తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## టాస్క్ సీఓఓ రాఘవేందర్‌రెడ్డికి సన్మానం

**వెల్దండ, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** టాస్క్ సీఓఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గుండాల అంబ రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి వేద పండితులచే ఆశీర్వాదం అందించి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయాభివృద్ధికి నూతనంగా రూ.20లక్షలతో అతిథి గృహ నిర్మాణం చేపడుతామన్నారు. సన్మాన కార్యక్రమంలో తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్‌రెడ్డి, కమిటీ సభ్యులు అంజయ్య, లింగం, అర్చకులు కృష్ణయ్యశర్మ, నరహరిశర్మ, శివప్రసాద్‌శర్మ, సురేష్ శర్మ, శంతోష్‌శర్మ ఈఓ ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల రాజయ్య తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితోనే బాల్య వివాహ నిర్మూలన

**తెల్కపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** సమిష్టి కృషితోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కెకెరెడ్డి పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్ట ప్రకారం నేరమని వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేకవారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటి గురించి తెలిపి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే సంబంధిత అధికారులకు చైల్డ్ లైన్ 1098 పోలీస్ శాఖ 100, కోనేరు సంస్థ వారికి, గ్రామ కార్యదర్శికి, తహసిల్దార్‌కు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఓ, బిబిఎ హెల్ప్‌లైన్ నంబర్ 18001027222, అంగన్‌వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజా ప్రతినిధులకు,తక్షణమే సమాచారంఅందించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చేందుకు నిధులు మంజూరు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** కార్తీక మాసంలో జరిగే శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయితో చర్చించి జిల్లా కలెక్టర్ నిధుల నుంచి బ్రహ్మోత్సవాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి గాను రూ.34 లక్షల నిధులను మంజూరు చేయించారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు మంచినీటి సమస్యలు రాకుండా ఉండేందుకు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్‌ను శ్రీ కురుమూర్తి స్వామి భక్తుల తరఫున దేవస్థాన ఈఓ మదనేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్దండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మల్టీజోన్-2 ఐజీ

**వెల్దండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** వెల్దండ పోలీస్‌స్టేషన్‌ను మల్టీజోన్ -2 ఐజీ సత్యనారాయణ ఐపీఎస్ శనివారం పోలీస్‌స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎస్పీ ఆధ్వర్యంలో పీడీఎస్ బియ్యం, ఇసుకఅక్రమరవాలు, అసాంఘీక కార్యక్రలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ, పనితీరును ఐజీ ప్రశంసించారు.కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు ఉన్నారు.

## అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి,కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, ఎం.ఆనందమ్మ, కృష్ణార్జున, నవనీత, రఘుపతిరెడ్డి, యాదన్న యాదవ్, గోపాల్, అంజయ్య, వెంకటరా ములు పాల్గొన్నారు.

**హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన:** హన్వాడ మండలంలోని షేక్‌పల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అభయ హస్తం కింద అర్హులైన లబ్దిదారులకు సబ్సిడి సిలిండర్ల కోసం రూ.500లకే సిలిండర్లు అందించే పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు..

(మొదటి పేజీ తరువాయి)

సాధించాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ సాధించేలా కృషి చేసి నాగర్‌కర్నూల్ జిల్లాకు జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కలెక్టర్‌అకాంక్షించారు. యువతవివిధ జానపద కళల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి సీతారాంనాయక్, ఎస్‌జీ ఎఫ్ సెక్రటరీ పాండు, డీఎస్‌ఓ రాజశేఖర్‌రావు, జానపద కళాకారులు పద్మలయ రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మండల ఓటర్ జాబితా విడుదల

**వెల్దండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 32 గ్రామ పంచాయతీల ఓటర్ జాబితాను ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్ సవరణ తప్పులు లేకుండా, వార్డుల వారిగా సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గ్రామాల వారిగా ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటర్ జాబితాలు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్త ఓటర్ నమోదు చేసుకున్న వారు ఓటర్ ఐడీ కార్డులు రాకపోతే వార్డుల వారిగా అందుబాటులో ఉన్న జాబితాలో పరిశీలించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం : అడ్డుకున్న పోలీసులు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** కుటుంబంలో చిన్నపాటి గొడవలకు క్షణికావేశంలో తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. తాజాగా శుక్రవారం మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్డె అశ్విని భర్త రాములుతో గొడవపడి తమ ముగ్గురు ఆడపిల్లలతో కలిసి మండల కేంద్ర సమీపంలోని వంతెనపై నుంచి తాను కుమార్తెలతో కలిసి వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తుండగా అటుగా పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రెడ్డి, హోంగార్డు మల్లికార్జున్‌లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్న మహిళను అడ్డుకొని రక్షించారు. అక్కడే కుటుంబ సభ్యులను రప్పించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి మహిళను కుటుంబ సభ్యులతో పంపించేశారు. మహిళతో పాటు చిన్నారులను ఆత్మహత్యాయత్నం నుంచి కాపాడిన పోలీసులను ఎస్సైతో పాటు మండల కేంద్ర ప్రజలు అభినందించారు.

## ఎంపిపి కుటుంబానికి పరామర్శ

**కొల్లాపూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** పెద్దకొత్తపల్లి మాజీ ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ సోదరుడు సూర్యబాలగౌడ్ దశదినకర్మ శనివారం నిర్వహించారు. దశదిన కార్యక్రమానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్ హాజరై సూర్య బాలచందర్‌గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ సూర్య బాలచందర్‌గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్‌తో పాటు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

**చిన్నంబావి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా ఎన్నికైన ప్రమోదినిపాండేశ్వర్‌రెడ్డిని, వైస్ ఛైర్మన్ విజయవర్ధన్‌రెడ్డిని, మార్కెట్ యార్డు కమిటి డైరెక్టర్లు రామన్‌గౌడ్, కవితను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి రైతులు మార్కెట్ యార్డులోకి ధాన్యం తీసుకొచ్చినప్పుడు వారి అవసరాలను గుర్తించి వారికి సహకారంగా ఉండాలని నూతన మార్కెట్ యాడ్ కమిటి ఛైర్మన్‌లతో కొత్త కళ్యాణ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, పెబ్బేరు టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకటరాములు, నాయకులు దయాకర్‌రెడ్డి, జితెందర్‌రెడ్డి,కృష్ణయ్యగౌడ్, షకీల్, చిన్నంబావి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వెల్లటూర్ గ్రామ మాజీ సర్పంచ్ మద్దిలలేటి, ఆకుల నారాయణ, భోగం రమేష్, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ యాదవ్,గోవింద్,డ్రైవర్‌మద్దిలేటి, లక్ష్మి నారాయణ, రైతుకమిటి అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కిట్ల పంపిణీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులకు శనివారం మున్సిపల్ కమిషనర్ సుజాత, టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్ చేతిలో మీదుగా పిపిఈ కిట్లు, హ్యాండ్ గ్లౌస్, గమ్, బూట్లు, రేడియం జాకెట్లు తదితర రక్షణ పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునిత, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ చెన్నకేశవులు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాధికారికి సన్మానం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** మండల నూతన ఎంఈఓగా నియమితులైన మురళీకృష్ణను శుక్రవారం మండల ట్రస్మా మండల ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు సన్మానించారు.కార్యక్రమంలో గౌతమ్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, విక్టరీ స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్‌గౌడ్, సాందీప స్కూల్ కరస్పాండెంట్ కాంతయ్య, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ రాజన్న, గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ నవీన్‌కుమార్‌రెడ్డి, కురుమూర్తి, స్కూల్ కరస్పాండెంట్ మల్లేష్, గీతాంజలిస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్,సిఆర్‌పిలు విజయసింహ, ప్రవీణ్ మజర్, కవిత పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వచ్చేనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజు విశేష పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులకు ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం సభ్యులు అందజేసి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్యను ఆహ్వానించారు. కార్యక్రమంలో వాసవి దేవాలయం కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, దొంత నరహరి, మనసాని నాగరాజ్, యువజన సంఘం వడ్వాట్ వెంకటేష్, చిగుళ్లపల్లి రాఘవేంద్ర, కొత్త సుజిత్, మనసాని కిరణ్, స్వామి, సంకలాపూర్ రఘు, కట్ట అశ్విన్, తిరుపల్, రంగనాథ్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.